# White Coat Ceremony in AIIMS Bibinagar

శుక్రవారం ఫిబ్రవరి 5, 2021

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

బీబీనగర్: బీబీనగర్ ఎయిమ్స్‌లో చదివే వైద్య విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దిల్లీ ఎయిమ్స్ రిజిస్ట్రార్ సంజీవలాల్‌వానీ అన్నారు. గురువారం బీబీనగర్ ఎయిమ్స్ వైద్య కళాశాలలో 'తెల్లకోటు వేడుక' నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి సంవత్సరం వైద్య విద్య విద్యార్థులకు ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియాతో కలిసి ఆయన తెల్లకోటు అందించి మాట్లాడారు. బీబీనగర్ ఎయిమ్స్ క్యాంపస్ దిల్లీ ఎయిమ్స్ తరహాలో ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ అపర్ణ వర్మ, రాహుల్‌నరాగ్, డిప్యూటీ డైరెక్టర్ అనంత రావు, డీన్ నీరజ్‌అగర్వాల్, డాక్టర్ శ్యామల, డాక్టర్ గోవింద్ పాల్గొన్నారు.

**Source: Enadu**